ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—74003
Office—Three Lines—72126
Reg. H. 309.
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం * *

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
క్యాబినెట్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 18 2-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 కాలంకు „ 2-00
కంపెనీ టెండర్లు, కోట్సుపోటీనులు, „ 4-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు (పర్ ఛార్జీ అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

రుచిచూచి వ్యత్యాసం గమనించండి
ప్రఖ్యాతి గాంచిన బొంబే సెంటెడ్ సుపారి
ఆర్. కె. ఎస్ దిల్ రంజన్
రిజిస్టర్డ్ నెం. 166729
1951 నుండి పేరెన్నికగన్నది
ఇప్పుడు హైదరాబాద్‌లో లభిస్తుంది
స్థానిక కార్యాలయం: 5-2-421, కోఠీ అబ్బుల్లా,
హైదరాబాద్-1 (ఆ. ప్ర)

111977

సంపుటి 8 : సంచిక 253 * సికిందరాబాద్ 21—6—1968 శుక్రవారం * 6 పేజీలు: 12 పైసలు

మత కల్లోలాలకు కారకులైనవారికి కఠిన దండన అవసరం

జాతీయ సమైక్యతా మండలి సమావేశంలో స్థూలంగా నిర్ణయం

శ్రీనగర్, జూన్ 20 (యు.ఎన్.ఐ. పి.టి.ఐ)

మతకలహాలతో సంబంధంగల వ్యక్తులపై ప్రభుత్వం అతితీవ్ర చర్యలు గైకొనడం అవసరమని నేటి జాతీయ సమైక్యతా సాధన మండలి సమావేశంలో ఇక్కడ స్థూలంగా అంగీకారం కుదిరినది

మతకల్లోలాలను పురికొల్పుతున్న వారిపై చర్యలు గైకొనడంలో కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వాలుకూడా విఫలమైనాయని నేటి చర్చలలో పలువురు ఆరోపించారు.

జాతీయ సమైక్యతకు అత్యంత ప్రమాదకరమైన మత తత్వం నిర్మూలనకు బహుముఖ కృషి అవసరమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తన ప్రారంభోపన్యాసంలో చెప్పారు.

మతకలహాల సంఖ్య పెరగడమే గాకు డా, అవి కేరళ, మైసూరువంటి కొత్త రాష్ట్రాలకు, నూతన సమాజాలైన పారిశ్రామిక కార్మిక వర్గాలకు కూడా వ్యాపి చడంపట్ల హోం మంత్రి శ్రీ చవాన్ ఆందోళన వ్యక్తం చేశారు.

భాషా సమస్య

జాతీయ సమైక్యతకు మత తత్వం, ప్రాంతీయ తత్వం అద్దళకువులని వివరిస్తూ, "నూతన భారతీయత, భారతీయ పౌరసత్వం" అధారంగా నూతన విలువలను [illegible] విజ్ఞప్తి చేశారు.

మండలి నేటి సమావేశాంతంలో మూడు ఉప సంఘాలు నియమించినది. మతతత్వం, ప్రాంతీయతత్వం, విద్యా సమస్యలు ప్రచార సాధనాలను సంబంధించిన సమస్యలను ఈ ఉపసంఘాలను పరిశీలిస్తాయి. కులతత్వ మతతత్వ ప్రబలడానికి కారణమవుతున్న ఆర్థిక సమస్యల గురించి కూడా మొదటి రెండు ఉప సంఘాలు పరిశీలించాలని మండలి నిర్ణయించినది.

ఈ ఉపసంఘాలు రేపు ఉదయం సమావేశమై మండలి తిరిగి సమావేశం కావడానికి ముందే నివేదికలు సిద్ధం చేస్తాయి.

మతతత్వం, ప్రాంతీయతత్వం తరువాత భాషాసమస్యలపై ప్రధానంగా చర్చ జరిగింది. ఉత్తర, దక్షిణ ప్రాంతాల మధ్య పెద్ద దుర్లక్షణ ప్రారంభం కావడం గురించి హెచ్చరిస్తూ, హిందీని అధికార భాషగా చేయడం గురించిన సమస్యపై నిర్ణయాధికారంహిందీయేతర ప్రాంతాల వారికి వదలివేయాలని హిందీ వాదులకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ [illegible] విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప కూడా ఇలాగే విజ్ఞప్తి చేశారు. కొంతకాలం క్రిందట ప్రధాని మద్రాసు పర్యటనలో ఇచ్చిన హామీనుపరించి ఈ విషయంపై పూర్తిగా పునఃపరిశీలన జరపాలని డి. ఎమ్. కె. నాయకుడు శ్రీ నెడియన్ కోరారు. దేశభాషలపై ఏ ప్రాంతీయభాషకూ పెత్తనం ఉండరాదని హిందీని అధికారభాషగా అంగీకరించడానికి వీలులేదని ఆయన అన్నారు.

భాషా సమస్యను తిరుగదోడడానికి ఎటువంటి ప్రయత్నమూ జరగరాదని శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి (ఇం) అన్నారు. రాజ్యాంగం, కాపాలు ఇదివరకే నిర్ణయించిన సమస్యలపై పునఃపరిశీలన విపరీత పరిణామాలకు దారితీస్తుందని ఆయన అన్నారు.

మతతత్వం, ప్రాంతీయతత్వం రెచ్చగొట్టే శక్తులను తీవ్రంగా అణచివేయడ చివరికి నిషేధించడం కూడా అవసరమని శ్రీ నిజలింగప్ప అన్నారు.

మతతత్వంతో హత్యలు చేసేవారికి మరణదండన విధించాలని శ్రీ గజేంద్ర గడ్కర్ కోరారు.

మతవిద్వేష ప్రచారాన్ని నేరంలను నిర్మూలించడానికి అవసరమైతే కొత్త శాసనాలు చేయాలని మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్త కోరారు. ఆయా వాదాన్ని అతివాద కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య బలపరుస్తూ, వాటి అమలుకానికి కారకులు భూస్వాములు పెట్టుబడిదారులు అని ఆరోపించారు.

జనసంఘ నాయకుడు ఎ. బి. వాజ్‌పేయీ మతకలహాలను ఖండించారు. అయితే ఉద్యోగ విషయాలలోనూ, ఇతర విషయాలలోనూ, దేశంలోని పౌరులందరికీ ఒకే విధమైన నియమావళి రూపొందించాలని కోరడాన్ని కూడా మతతత్వంగా చిత్రించే ధోరణిని ఆయన ఖండించారు.

మతతత్వ ప్రాంతీయతత్వం నిర్మూలనకు కృషి చేయడం గురించే మరికొన్ని ముఖ్య అంశాలపై కూడా నేటి సమావేశంలో అంగీకారం కుదిరింది.

మండలి నిర్ణయాలను సక్రమంగా అమలుజరపడానికి శాశ్వతయంత్రాంగం ఏర్పాటు చేయాలన్న ప్రధాని సూచనను సమావేశం ఆమోదించింది.

విద్యావ్యవస్థలో తీవ్రమైన మార్పులు అవసరమని పాఠ్యగ్రంథాలు రచనకు జాతీయస్థాయిలోర్డు ఏర్పాటు చేయాలని సమావేశం అంగీకరించింది.

సమస్యలన్నిటినీ సయుక్త చర్చల తరువాత బహుజనాభిప్రాయాన్ని అనుసరించి పరిష్కరించుకోవాలని చాలామంది అభిప్రాయపడ్డారు.

శ్రీ యస్. ఎమ్ జోషి (శ్రీ, ఎస్. ఎ. డాంగే గారి తొమ్మిదిమంది సభ్యులు ఈ సమావేశానికి హాజరు కాలేదు.

ప్రస్తుత రూపంలో మండలి నిష్ఫలం

ప్రధానికి లేఖలో జయప్రకాశ్ వివరణ

శ్రీనగర్, జూన్ 20 (యు.ఎన్.ఐ)

ప్రస్తుతం రూపొందించిన జాతీయ సమైక్యతామండలి, లక్ష్యాలను సాధించలేదని తాను భావిస్తున్నట్లు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ప్రధాని ఇందిరాగాంధీకి వ్రాసిన లేఖలో చెప్పారు.

జాతీయ సమైక్యతామండలి సమావేశాలలో శ్రీ జయప్రకాశ్ పాల్గొనడం లేదు. మండలి సభ్యునిగా నియమిస్తూ ఈ సమావేశంలో పాల్గొనాలని కోరుతూ ప్రధాని ఇందిరాగాంధీ పంపిన ఆహ్వానానికి సమాధానమిస్తూ శ్రీ జయప్రకాశ్ పై విధంగా అన్నారు.

మనదేశంపై సైనిక దండయాత్రను పురస్కరించుకొని పండిత్ నెహ్రూ నియమించిన జాతీయ సమైక్యతామండలిని రద్దు చేసిన దుకు శ్రీ జయప్రకాశ్ విచారం వ్యక్తం చేసారు.

దేశ సమైక్యతకు భంగకరంగా తలయెత్తిన సమస్యలన్నీ ప్రభుత్వ విధానాలవల్ల [illegible] రాష్ట్రాలకుమధ్య సరిహద్దుల వివ

(మిగతా 2వ పేజీలో)



నగరంలోని గౌలిగూడ బస్సుడిపోలో ప్రయాణీకులు దిగడానికిగాను ప్రత్యేకంగా నిర్మించిన స్టేషన్‌కు సహకారశాఖ మంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి ఈనెల 19వ తేదీన ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

అణ్వస్త్రేతర రాజ్యాల రక్షణకు హామీల తీర్మానం ఆమోదం

భద్రతా మండలి వోటింగ్‌లో ఇండియా పాకిస్తాన్‌లతో సహా ఐదుదేశాల తాటస్థ్యం

న్యూఢిల్లీ, జూన్ 20 (పి. టి. ఐ)

అణ్వస్త్రవ్యాప్తి నిరోధ ఒప్పందంపై సంతకంచేసే దేశం భద్రతకై హామీఇస్తూ అమెరికా రష్యా, బ్రిటన్‌లు సమష్టిగా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భద్రతామండలి నిన్న రాత్రి ఆమోదించింది.

తీర్మానానికి అనుకూలంగా 10 వోట్లురాగా, వ్యతిరేకంగా ఎవరూ వోటుచేయలేదు. కాని అల్జీరియా, బ్రెజిల్, ఫ్రాన్స్, ఇండియా, పాకిస్తాన్‌లు తాటస్థ్య వహించాయి.

వోటింగ్‌కు ముందు భారత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి మాట్లాడుతూ, అణ్వస్త్రేతర రాజ్యాల భద్రతకు సంబంధించిన మౌలిక సూత్రాలకు పూర్తిగా అనుగుణంగా నందున ఈ తీర్మానాన్ని భారత ప్రభుత్వం బలపరచజాలదని స్పష్టం చేశారు.

అయితే కేవలం జాతీయత ప్రయోజనాలకు మాత్రమే నిరోధింపజాలనే భారత జాతి దృఢనిర్ణయాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధ ఒప్పందంపై సంతకంచేసే దేశాల భద్రతకు హామీలను ప్రతిగా ఇవ్వజూపారాదని, అణ్వస్త్ర రాజ్యాలపై అట్టి బాధ్యత సమితి నిబంధనల రీత్యానే ఉన్నదని ఆయన అన్నారు.

ఒప్పందంపై సంతకంచేయని దేశాల పట్ల చిత్రణ చూపేరీతిలో తీర్మానం ఉన్నదని ఆయన అన్నారు.

ఈ హామీలు యెంతవరకు నిలుపుకుంటారనే విషయంలో పాకిస్తాన్ కూడ సందేహం వ్యక్తంచేసింది. హామీలు కాటో, వారసత్వ కూటములు ఏవిధ దేశాలకు మాత్రమే విశ్వసనీయమైనవని, అంటే ప్రత్యేక హామీలుపొందిన దేశాలకు కూడా ప్రయోజనకరం కావచ్చునంటూ, అణ్వస్త్రాలతో దేశాలు దాడి జరిపితే భారత దేశానికి సహాయం చేయగలమని అధ్యక్షుడు జాన్సన్ ఇచ్చిన హామీని పాక్ ప్రతినిధి అన్యాయదేశంగా ప్రస్తావించారు.

ఇథియోపియా తీర్మానానికి అనుకూలంగా వోటు చేసినదానిని ఈ హామీల వల్ల భద్రత నిర్వర్తిలోదని సందేహం వ్యక్తం చేసింది.

గోధుమ ధరల పెరుగుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 20

దిగుమతి చేసుకున్నరకం గోధుమ ధరను పెంచారు.

మునిసిపాలిటీ ప్రాంతంలో ఇప్పుడు కిలో 81 పైసలు కంటే పెరిగి గ్రామీణ ప్రాంతంలో 82 పైసలు.

అహార కార్పొరేషన్ వారు రాష్ట్రంలోకి

పంచాంగం

శుక్రవారం, జూన్ 21

స్వస్తిశ్రీ శాంద్రమాన శ్రీశకవాసుసంవత్సర జ్యేష్ఠ కృష్ణ పంచమి సాయం గం. 6-40 నిం॥ వరకు. తదుపరి బ్రాహ్మి ఆశ్వని ఉదయం గం. 7-37 నిం॥ వరకు. తర్వాత భరణి. వర్జ్యం. సాయంత్రం గం. 6-26 నిం॥ ముండి గం. 8-14 నిం॥ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము కొత్తవ్యాపారముల ప్రారంభమునకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకుశలేషణకూ, శ్రీదారంగసంబంధ విషయములకూ, బంధుమిత్రులనుండి సహాయాపేక్షకూ శుభము.

మధ్యాహ్న పాతం సమయములు బహిరంగ సభలకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకుశలేషణకూ, వ్యాపార సంబంధ విషయములకూ, సంగీత, నాటక, చలనచిత్రరంగ సంబంధ విషయములకూ శుభము.

వ్యాపార రంగం:- వెండి బంగారములు యథాతథముగా నుండును మూలికలు, మాపెగింజలు, వ్రత్తి, ఆవనవార, స్టాటులు, పేర్ల ధర హెచ్చును.

ఆంధ్రభూమి

శుక్రవారం, 21 జూన్ 68

లాటరీ ఆర్థిక విధానం

ప్రణాళికా కార్యక్రమాలకు అవసరమయ్యే నిధులు సంపాదించడానికి మైసూర్ ప్రభుత్వం లాటరీలు ప్రారంభించాలని యోచిస్తున్నది. కేరళ ప్రభుత్వం ఇదివరకే లాటరీల పథకాన్ని ప్రారంభించి నిర్వహిస్తున్నది. ప్రభుత్వానికి అదొక మంచి ఆదాయ మార్గంగా రూపొందినదికూడా. ఇప్పుడు మైసూర్ ప్రభుత్వంకూడా ప్రణాళికా వనరుల సేకరణ నిమిత్తం ఇతర చర్యలతోపాటు లాటరీలను ప్రారంభించే విషయం యోచిస్తున్నది. కేరళ ప్రభుత్వ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని పథకం వివరాలను రూపొందించడానికి ప్రయత్నం సాగుతున్నది.

ఉత్కళవంటి రాష్ట్రాలలో చాలా కాలంగా కళాశాలలు, క్రీడాసంస్థలు, ఇతర ధర్మకార్యాల నిర్వహణకు లాటరీలను ప్రధాన ఆదాయ మార్గంగా పెట్టుకొన్న సంస్థలు కొన్ని ఉన్నాయి. కాని రాష్ట్ర ప్రభుత్వాలు లాటరీలను, గుర్రపు పందెములను నిర్వహించడం, తద్వారా ధనార్జన చేయడం కొత్త విషయం.

నిజానికి ప్రణాళికా సంఘమే రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ పథకాలను నిర్వహించే అవకాశాలు పరిశీలించాలని సూచించినది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులైన డాక్టర్ డి.ఆర్. గాడ్గిల్ గారు చెప్పినట్టు విదేశ సహాయం, జాతీయకరణ అనే "తురుపుల"ను ప్రభుత్వం వాడుకున్నది ఇక మిగిలిన "తురుపు"లేవు. అందుచేత వనరుల సమీకరణకు కొత్త పంథాలు త్రొక్కడం అవసరమవుతున్నది. వీలైన చోటల్లా పన్నులు వెంబారు. రైళ్లు, బస్సులు. తంతితపాలా సౌకర్యాలవంటి ప్రజోపయోగకరమైన సర్వీసులనుకూడా ఆదాయ మార్గాలుగా మార్చివేసి అనువుగా ఉన్నప్పుడల్లా వాటి రేట్లను హెచ్చిస్తూ వచ్చారు. ఫలితంగా జీవనవ్యయం విపరీతంగా పెరిగి కార్మికులు, ఇతర నికరాదాయ వర్గాలవారు వేతనాల పెంపుదలకోసం ఉద్యమాలు ప్రారంభించే పరిస్థితి ఉత్పన్నమైనది. సమాజంలో ఒక విధమైన అశాంతి వాతావరణం ఏర్పడుతున్నది.

మరోవంక విదేశ సహాయంతో నిర్మించిన భారీ పథకాలు ప్రాధాన్యతల నిర్ణయాల లోపాలవల్ల, నిర్వహణ లోపాలవల్ల అనుకున్న విధంగా ప్రతిఫలాన్ని సంపాదించలేకపోవడంతో పాత రుణాలు చెల్లించడానికి కొత్త రుణాలు తీసుకోవలసిన పరిస్థితి ఉత్పన్నమైనది ఈ పరిస్థితి నంతటినీ చక్కదిద్దడానికి తోడ్పడుతుందనుకుని తప్పుడు అంచనా వేసుకుని రూపాయి విలువ తగ్గించడంతో విదేశవస్తు రకం నిల్వలు మరింత దెబ్బతిన్నాయి ఈ పరిస్థితులలో నాల్గవ ప్రణాళికకు కొంతకాలం పాటు విరామం ఇవ్వడంకూడా జరిగింది.

ఇప్పుడు విదేశ సహాయాన్ని కనీస స్థాయిలో ఉంచుతూ, వీలైనంతవరకు దేశీయ వనరులపైనే ఆధారపడుతూ నాల్గవ ప్రణాళికను అమలుపరచుకోవలసి ఉంటుంది డాక్టర్ గాడ్గిల్ గారు చెప్పినట్టు ఆనాడు ఇంపీరియల్ బ్యాంకును, జీవిత భీమా రంగాన్ని జాతీయంచేసి ప్రభుత్వంతీసుకొన్న నిర్ణయం చరిత్రాత్మకమైనది వాంఛనీయమైనదికూడా ఆ నిర్ణయాల గురించి నేడు ఎవ్వరూ బాధపడనవసరంలేదు కాని తద్వారా లభించిన పెట్టుబడులను సక్రమ పద్ధతిలో, పెట్టుబడికి తగిన ప్రతిఫలం వచ్చే విధంగా వినియోగించామా అన్న విషయంపై పునఃపరిశీలన చాలా అవసరం ప్రైవేట్ వ్యాపారులు, పెట్టుబడిదారుల దోపిడిని అరికట్టడానికి వివిధ ప్రజోపయోగకర రంగాలలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రోత్సహించడం సిద్ధాంతరీత్యా మంచిదే కాని నిర్వహణా లోపాల కారణంగా నేడు ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే స్థితికి వస్తున్నాయి ప్రభుత్వ రంగ సంస్థలు దోపిడీ సంస్థలుగా మారకూడదు కాని లాభాలు ఆర్జించకూడదనే నియమం ఎక్కడాలేదు కమ్యూనిస్టు దేశాలలోకి అగ్రగణ్యమైన రష్యాలోకూడా ఈ సంస్థలు నిర్ణీత స్థాయిలో లాభాలు ఆర్జిస్తూనే ఉన్నాయి ఆ లాభాలను ప్రభుత్వరంగం విస్తరణకు వినియోగించవచ్చు. అలా జరిగినప్పుడు ప్రజలకు వాటిలో విశ్వాసం కుదురుతుంది

మన అదృష్టం బాగుండి ఈ సంవత్సరం పంటలు బాగా పండటంవల్ల, వ్యవసాయోత్పత్తుల ధరలు కొంత తగ్గుదల సూచించడంవల్ల ఆర్థిక వ్యవస్థ నిలద్రొక్కుకోగల స్థితిలో ఉన్నది కాని వ్యవసాయ రంగంలో ఈ లభివృద్ధి మరికొంత కాలంపాటు నిలకడగా ఉండే విధంగా చర్యలు తీసుకోవలసి ఉంటుంది నాల్గవ ప్రణాళికలో ఈ అంశానికి ప్రాధాన్యం ఇస్తున్నందున పరిస్థితి మెరుగుకావగలదని ఆశించవచ్చు.

కాని ప్రణాళికలు లాటరీ ఆర్థిక విధానంమీద ఆధారపడే స్థితి రావడం హర్షించదగిన విషయమేనా?

సైన్యంలో స్వల్పకాలిక కమిషన్లు

న్యూఢిల్లీ, జూన్ 20

సైన్యంలో స్వల్పకాలిక కమిషన్లు మంజూరు చేయటానికిగాను అభ్యర్థులను శిక్షణ యివ్వడానికి ఉద్దేశించిన తరగతులు (అష్టమ తరగతులు) మద్రాసులోని అధికార శిక్షణపాఠశాలలో, 1969 మే నెలలో ప్రారంభమౌతాయి.

ప్రస్తుతం సైన్యంలో పనిచేస్తున్న సిబ్బంది. ఇతరులుకూడా వీటికై దరఖాస్తులు పెట్టవచ్చును. అయితే అభ్యర్థులు ఇంటర్మీడియట్, లేదా అందుకు సరిసమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై వుండాలి. వారి వయస్సు 19 నుంచి 25 సంవత్సరాల లోపు వుండాలి.

అభ్యర్థి పేరు, తండ్రి పేరు, పూర్తి చిరునామా, జాతి వయస్సు, విద్యార్హతలు వివరిస్తూ తెల్ల కాగితం మీద అభ్యర్థులు దరఖాస్తు పంపవచ్చును. ఢిల్లీ ప్రాంతానికిగాని దిల్లై వాతవరణప్రాంతానికిగాని లేదా బిగ్రేడ్ ప్రధాన కార్యాలయానికిగాని ఆగస్టు 10వ తేదీ లోగా నేరుగా దరఖాస్తులు పంపాలి.

పనిలో కమిషన్ పొందటానికి అభ్యర్థులు ఇంటర్వ్యూకు ముందు సేవల ఎన్నికలలోర్డు యెదుటవాని లేదా కమానదళ ఎన్నికలలోర్డు యెదుటవానిలోపల పున్నట్టయితే మిగత అర్హతలు కూడా వారికి ఉన్నట్టయితే ప్రారంభంలోనిరిగే ఇంటర్వ్యూకు వారు హాజరు కావనవసరం లేదు. వారు నిర్ణీత దరఖాస్తుఫారాలు పూరించి పంపవలసి వుంటుంది, ఢిల్లీ ప్రాంతం కు చెందిన లేదా ఉపప్రాంతం నుంచి వారి లేదా బిగ్రేడ్ ప్రధాన కార్యాలయం నుంచివారి ఈనిర్ణీత దరఖాస్తు ఫారాలను తెప్పించుకోనవచ్చును ఈదరఖాస్తుఫారాలను సిబ్బందికైన నిర్ప్రధాన కార్యాలయానికి పంపాలి.

వైజయంతిమాల నృత్యబృందం విదేశ పర్యటన

బొంబాయి, జూన్ 20 (యుఎన్ఐ)

10 మంది నర్తకులు, గాయకులు, వాద్యకళాకారుల బృందంతో ఫిల్మ్ నటి వైజయంతిమాల రేపు బాలాలపాటు మధ్యప్రాచ్యం, యూరప్, అమెరికాలలో పర్యటనకై వచ్చే నెల 3వ వారంలో బయలుదేరి వెడుతున్నారు. అమెరికన్ డాక్టర్ కాశీ కూడా వెంట ఉంటారు. తమ నృత్య ప్రదర్శనలలో భరతనాట్యం ప్రధానాంశంగా ఉంటుందని ఆమె తెలిపారు.

బర్మా సరిహద్దులో నాగావిద్రోహుల కేంద్రాల నిర్మూలన

కోహిమా, జూన్ 20 (యు.ఎన్.ఐ)

నాగారాష్ట్రం, బర్మాల మధ్యగల సరిహద్దు ప్రాంతంలో నాగావిద్రోహులకు చెందిన 25 కేంద్రాలను భారత రక్షణ దళాలు ఇటీవల నిర్మూలించినట్లు అధికారవర్గాలన్నాయి తెలిసినది. వైపాకు రాకపోకలు సాగించే నాగావిద్రోహులు చారిలో మణిపులుగా ఉపయోగపడడానికై సరిహద్దుప్రాంతంలో 2 వందలమైళ్ళ పొడవునా నాగావిద్రోహులు ఈ కేంద్రాలను నిర్మించారు. లోంగ్, అవాకు గే, పొచూరిలలో నిర్మించిన కేంద్రాలు ముఖ్యమైనవి.

పెద్ద సంఖ్యలో బృందాలు వెళ్లే ఈ నాగావిద్రోహులు ప్రాంతంలో సరిహద్దు దాటిగుండా అటుఇటు యించానికై రక్షణదళాలు ఇతోధికంగా గస్తీ చర్యలు సాగిస్తున్నాయి. గూఢచారి శాఖవారుకూడా అప్రమత్తంగా ఉంటూ సమాచారం సేకరిస్తూ ఉండడం ఇదివరకు ఉన్న మణిపు కేంద్రాలుకూడా నేలమట్టం కావడంతో నాగావిద్రోహులకు ఇప్పుడుసరిహద్దుదాటడంచాలా కష్టమైపోయింది. అయితే ఇంత చేసిన తరువాత కూడా అక్రమంగా సరిహద్దులు దాటడమనేది సాగుతునే ఉన్నది. ఈ ప్రాంతమంతా దుర్గమ అరణ్యాలు కొండలు, మిట్టపల్లాలతో నిండి ఉన్నందున ఎవరూ ప్రవేశించకుండా సరిహద్దులో కట్టుదిట్టాలు చేయడం సాధ్యం కాదని అధికారులే ఒప్పుకుంటున్నారు.

వర్షాకాలంలో కూడా ప్రయాణానికి వీలైన రోడ్డు ఈ ప్రాంతంలో అసలే లేకపోవడం, ఉన్నరోడ్డు కూడా సరిహద్దు వరకు లేకపోవడం, సరిహద్దుకు 20 మైళ్ల 30 మైళ్ల దూరానే అంగ మవుతాయి సరిహద్దు దాటుకోవాలంటే మరో 20 మైళు 30 మైళ్లు కాలిబాటన ప్రయాణం చేయాల్సి ఉంటుంది కాబట్టి దళాలను సకాలంలో చేరవేయడం సాధ్యం కాదు.

మే నెలలోగాని ఈ నెలలో ఇంత వరకు గాని, నాగా విద్రోహులెవరూ సరిహద్దు దాటలేదని అధికార్లు తెలుపుతున్నారు.

ఏప్రిల్ మూడవ వారంలో ఆనరల్ దోసాయ్ నాయకత్వాన వైపాకు ప్రయాణమైన 280 మంది నాగా విద్రోహులు దళం సరిహద్దు దాటిన తర్వాత బర్మా భూభాగంలో బర్మా రక్షణ దళాలుకు విద్రోహులను అటకాయించి వారి సందర్శనలో జరిగిన ఘర్షణలో కనీసం 80 మంది నాగా విద్రోహులు మరణించి ఉంటారని ఇక్కడ నాగా విద్రోహులకు చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

మిగిలిన వారిలో కొంతమంది నష్టకష్టాలకు ఓర్చి వైపాకు చేరుకోగా కొంతమంది వెనుకకు తిరిగివచ్చారు.

వైపాలో శిక్షణపొంది తిరిగివచ్చిన తరువాత భారత రక్షణ దళాలకు పట్టుబడిన నాగా విద్రోహుల వద్ద కొన్ని రైఫిళులు లభించినవి. నాగా విద్రోహులు తమకు వైపాలో బహుమతిగా లభించిన ఈ రైఫిళితో తమ మాతృభాషలో పోట్టు ప్రకటనలున్నారు. అంగామీ భాషలోనూ, నాగారాష్ట్రంలోని వివిధ మాండలిక భాషలలోనూ వ్రాసిఉన్న ఈ పోట్టును ఇంగ్లీషులోకి తర్జుమాచేసి చూడగా దీనిలో మావో విప్లవోద్యమ గెరిల్లా పోరాట మార్గాలు వ్రాసి ఉన్నట్టు తెలిసినది. దీనితో పాటు "తుపాకి ద్వారానే ప్రభుత్వాధికారాన్ని హస్తగతం చేసుకోగలమని ప్రతిక్రమ్యూనిస్టు విశ్వసిస్తాడు" అనే మావో సూక్తి కూడా ఒక రైఫిళి వ్రాసి ఉన్నది.

మావో నిరేశించిన గెరిల్లా పోరాట మార్గాలు దాదాపు ప్రతి రైఫిళి వ్రాసి ఉన్నవి.

"శత్రువు పురోగమిస్తే మనం తిరోగమిస్తాము" "శత్రువు అలసిపోతే మనము విరుచుకుపడతాము" "శత్రువు తిరోగమిస్తే మనం పురోగమిస్తాము" అనే మూడు సూత్రాలు ప్రధానమైనవి.

"వంటలను బాగానం చేయకూడదనీ మహిళలను అవమాన పర్చకూడదన్న సూత్రాలు కూడా ఈ రైఫిళిలో వ్రాసి ఉన్నవి

జయప్రకాశ్ వివరణ

(వి వేణి తరువాయి)

యమై, నదీజలాల విషయమై తగాదాలు విధులకెటాయించు విషయమై వచ్చిన పేచీలన్నిటినీ ప్రభుత్వం అఖిల భారతీయులే కేంద్రకమిషన్ల వంటి సంస్థలను నియమించి ఈవివాదాలను పరిష్కరించియుండేదని జయప్రకాశ్ అన్నారు.

పార్టీ ప్రయోజనాలకే పరమార్థంగా సాగుతున్న రాజకీయాలవల్లనే చిక్కులు అనర్థాలు చావురిస్తున్నాయని ఆయన అన్నారు.

పూర్వం జాతీయసమైక్యతా మండలి చేసిన నిర్ణయాలను అమలుచేయడానికి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదని కేంద్రంలోనూ అన్ని రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉన్నప్పుడు కూడా తీసుకోవాలసిన చర్యలు కొన్నిమాత్రం అమలు చేయలేదని ముఖ్యంగా హిందీ రాష్ట్రాలలో ఈ సూత్రంపట్ల అవలంబించిన నిర్లక్ష్యవైఖరిచూస్తే ఈ విషయం రుజువవుతుందని ఆయన అన్నారు.

పార్థసారథి హెచ్చరిక

(వి వేణి తరువాయి)

గాక బ్యాంకింగ్ సమితి బార్డర్కు భంగకరంగా ఉన్నాయని భారత ప్రతినిధి (శ్రీ) పార్థసారథి భద్రతా మండలి సమావేశంలో ప్రకటించారు.

రక్షణలపై భద్రతా మండలి తీర్మానం ఆమోదించడానికి ముందు (శ్రీ) పార్థసారథి మాట్లాడుతూ అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగించాలన్న భారత ప్రభుత్వ విధానాన్ని పునరుద్ఘాటించారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ ఒడంబడికపై సంతకాలు చేసినా చేయకున్నా అణ్వస్త్ర రహిత రాజ్యాలన్నిటికీ రక్షణల హామీ ఉన్నప్పుడే అది బార్డర్కు అనుగుణంగా ఉంటుందని ఆయన స్పష్టం చేసారు

అణ్వస్త్ర నిరాయుధీకరణలోపే ఈ సమస్య పరిష్కారమౌతుందని, అణ్వస్త్రాలన్ని పూర్తిగా నిర్మూలించినప్పుడే ఆశయసిద్ధి జరుగగలదని (శ్రీ) పార్థసారథి అన్నారు. అణ్వస్త్ర రహిత రాజ్యాలు రక్షణకోసం అణ్వస్త్ర రాజ్యాల దయాదక్షిణ్యాల మీద ఆధారపడి ఉండడం అణ్వస్త్ర రాజ్యాలు తమ ఆయుధబలం ద్వారా ఒత్తిడి తెచ్చి మెయిల్ గీకు పూనుకోవడం జరుగరాదని ఈ దృష్టితోనే రక్షణ హామీల విషయం పరిశీలించాలని ఆయన అన్నారు.

స్కూలు దరఖాస్తు ఫారాలలో కులమతాల ప్రసక్తి ఉండరాదు

పద్ధతి మార్చాలని ప్రభుత్వానికి లవణం విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 20

శ్రీ లవణం ఈ క్రింది విధముగా ప్రకటిస్తున్నారు:

స్కూళ్ళు, కాలేజీలు తెరవడం ప్రారంభమయింది. విద్యార్థులు తమదరఖాస్తు ఫారములలో కులం, మతం వ్రాయాలా అని కొందరు అడుగుతున్నారు.

అసలెప్పుడూ కూడా దరఖాస్తుఫారములలో కుల, మతం, ప్రాయాలని నియమం లేదు. అది బలవంతంగా ఉంటూ వచ్చింది. మనం స్వాతంత్ర్యం సంపాదించిన తర్వాత లౌకిక రాజ్యాంగాన్ని ఏర్పరచుకోవడంతో కులానికి మతానికి ప్రాధాన్యత లేదు. అయితే వెనుకబడిన జాతులకు, వెనుకబడిన కులాలకు కొన్ని ప్రత్యేక సదుపాయాలు, రిజర్వేషన్లు రూపంలో ఏర్పరచడం జరిగినదే గనుక వాటిని పొందగోరేవారుమాత్రం తాము ఆయా కులాలకు చెందామని ధృవపరచే పత్రాలు ఇవ్వవలసి వుంటుంది. ఇప్పుడు ఆలాంటి రిజర్వేషన్లు తగ్గిపోవడం వల్లను 10వ తరగతి వరకు అందరికీ ఉచితవిద్యకుమన రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం చేతను కులమత ప్రసక్తి అవసరం మరీ తగ్గిపోయింది. అయినా పాత పాఠాలకు పాత అలవాటులకు సంప్రదాయకంగా అలవాటైన విద్యాలయాల అధికారులు కులం మతం వ్రాయాలని పట్టుబట్టడం జరుగుతోంది. ఇది ఎంతో హానికరం యథార్థాన్ని తెలుసుకొని పాఠశాలలు, కళాశాలల అధికారు దరఖాస్తు ఫారంలలో కులమత ప్రసక్తి అవసరంలేదని చెప్పవలెనని కోరుతున్నాను. విద్యార్థులూ, వారి సంరక్షకులు కూడా కులమత ప్రసక్తి తేనవసరంలేదని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంతవరకు మన ప్రభుత్వం ఈ విషయమై ప్రచారం చేయక కులమతాల ప్రసక్తిని పరోక్షంగా ప్రోత్సహించడం ఎంతో హానికరమైనది.

ఇప్పటికైనా మన విద్యాశాఖవారు పాఠశాలలలో ప్రవేశించే సమయాలలో కులం, మతం, కాలాలను నింపాలను నియమం లేదని అలా నింపనివారిని పాఠశాలలో చేర్చుకోకూడదని విద్యాలయాల అధికారులు చెబితే ఆ అధికారులపై చర్య తీసికోవడంతో పాటు ప్రకటించాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

తిరిగి మనసమాజంలో కులమత తత్వాలు విషపూరితంగా పెరుగుతున్న యీ సమయంలో ప్రత్యేక సదుపాయాలు పొందాలంటే తప్ప మరియే సందర్భంలోనూ కూడా కులమత ప్రసక్తి అవసరం లేదని ప్రభుత్వము, ప్రజాసంస్థలు విరివిగా ప్రచారం చేయవలసిన బాధ్యతవుంది. అసలు దరఖాస్తు ఫారములనుంచి యీ కాలములు తొలగించడమే శ్రేయస్కరం

ఇదేవిధముగా కోర్టులలో సాక్ష్యములు ఇచ్చునప్పుడు దైవసాక్షిగా అని ప్రమాణము చేయవలసిన అవసరంలేదని "ఎవరి మేవను" పద్ధతిలో దైవసమ్మతం ప్రమేయంలేకుండ ప్రయాణం చేయవచ్చునని ప్రచారంచేయవలసిన అవసరం కూడా వుంది. పాత ఆచారాలకు అలవాటుపడిన ఉద్యోగులు సమతిత్రభారత రాజ్యాంగం ప్రసాదించిన సాంఘికసమానత్వానికి అవసరమైన యీ కనీస విషయాలను కూడా విస్మరించడం చాలా విచారకరం కనుక ప్రభుత్వం వెంటనే స్పష్టంగా ప్రకటించాలని పిటిక్రిందిగా ప్రచారం యివ్వాలని కోరుతున్నాను.

జూన్ 22,23 తేదీలలో మున్నూరుకాపు మహాసభ

హైదరాబాద్ జూన్ 20

ఆంధ్రప్రదేశ్ మున్నూరుకాపు సంఘ ఆరవ వార్షిక మహాసభ రాజమండ్రి లోని ఎస్.కె.బి.కాలేజ్ లో జూన్ 22, 23 తేదీలలో శ్రీ అన్నం విశ్వనాథరావు అధ్యక్షతన జరుగుతుంది. కొత్త సంవత్సరానికి (శ్రీ) ఎస్. కృష్ణమూర్తి నూతన అధ్యక్షుడుగా ఎన్నికైనారు. పదవీవిరమణ మంత్రి (శ్రీ) తోట రామస్వామి మహాసభను ప్రారంభిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి సుమారు 1000 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొనగలరని ఆహ్వాన సంఘం వారు తెలుపుతున్నారు.

కంటోన్మెంట్ భూములు సమస్యపైసత్యాగ్రహం

జి. యం. అంజయ్య ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

సికిందరాబాద్, జూన్ 20

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతాన్ని విభజించి గృహ నిర్మాణానికి అనుమతిమంజూరులో స్థలాలకు లీజు యించని పక్షంలో సత్యాగ్రహం పూరించి సామాజిక సంఘం అధ్యక్షుడు (శ్రీ) జి యం అంజయ్య నేడు పూనా రక్షణ కమాండ్ కు చెందిన కంటోన్మెంట్ భూముల విభాగం డైరెక్టర్ (శ్రీ) రామస్వరూప్ కు సమర్పించిన మెమొరాండంలో పొచ్చరించారు.

ప్రజావాణి

చక్కెరకోటా తగ్గింపు

అయ్యా!

కేంద్రప్రభుత్వం చక్కెరపై కంట్రోలును పాక్షికంగా తొలగించడానికి ముందు రేషన్ దుకాణాలలో రేషన్ కార్డులలో పేర్కొన్న కోటా ప్రకారం చక్కెరను ఇస్తు దేవారు. ఆ తర్వాత కార్డులలో తెలిపిన కోటాను క్రమక్రమంగా తగ్గించడ మవుతున్నది. కంట్రోలు ఉన్న రోజులలో బ్లాక్ మార్కెట్ రేటుకు చక్కెర అమ్మడం ఉండేది. అప్పటి బ్లాక్ మార్కెట్టు రేటు ఇప్పుడు బహిరంగ మార్కెట్టు రేటుగా చలామణి అవుతున్నది. గతంలో రేషన్ దుకాణాలనుండి కిలోలో చక్కెర తెచ్చుకొనే వాడకందారుకుయిప్పుడు 2 కిలోలు మాత్రం లభిస్తున్నది. ఇంతముందు "చంటా" మేరకు దిగజారుతుందేమోనన్న ఆనుమానం నిర్మూలనమవుతున్నది. చక్కెర వాడకందార్లలో పెక్కుమంది కాఫీ గత ప్రాణులన్న విషయం వత్తులకు విదితమే. పిల్లాజల్లాఉన్న బహుకుటుంబీకులైన మధ్యతరగతి వర్గాల వారు తమ దైనందిన అవసరాలలోనే తమకు చెల్లరిగానవచ్చే పరిమిత ఆదాయంలో కొంత మొత్తాన్ని బజారులో అధిక ధరకు పుస్తకంగా దొరికే చక్కెరను కరీదు చేయడానికి పడుగులు తియవలసిన అగత్యమేర్పడింది. ఇక రేషన్ దుకాణాలలో నిరికి సరఫరా అయ్యే ముతకబియ్యం(కోర్టుబియ్యం) అధ్వాన్నముగా ఉంటున్నది. ఇదుగురు పశ్చుబుగలకుటుంబానికి చెలకు ఇస్తున్న బియ్యం గోధుమల కోటాలు వారం రోజులకి మాత్రమే సరిపోతున్నాయనడంలో అతిశయోక్తి యేమీలేదు. మిగత 22 రోజులకు సరిపడేబియ్యాన్ను వారికులు కొన్నవారి గిట్టుబాటు రేటు ప్రకారం కరీదు చేయవలసి వస్తున్నది. జంటనగరాల పౌరులు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందులు, సమస్యలు తొలగించడానికి అధికారులు ఎత్తర చర్యలు గైకొనేటట్టు చూడాలని సివిల్ సప్లయిస్ శాఖ మంత్రినికోరుతున్నాను. నగర పౌరులకు లోగడ జరిగినన్న కోటా ప్రకారం చక్కెర అందేటట్టు చూడవలసి దని అభ్యర్థిస్తున్నాను. అధికారులు ఈ విషయాలను సానుభూతితో పరిశీలించి పౌరుల కాంక్షలను ఉపశమింపచేయడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.

జి. వి. రమణరావు

సికింద్రాబాద్

* * *

దేవరకొండలో పోస్టు సౌకర్యాలు

అయ్యా!

దేవరకొండలో ఎన్నో ఏళ్ళ క్రితము ఇద్దరు పోస్ట్ మెన్లను నియమించారు. ఆ తరువాత దేవరకొండ జనాభా పెరిగినది. పట్టణ వైశాల్యము కూడా చాలా అభివృద్ధి చెందినది. ప్రభుత్వ కార్యాలయములు కూడా ఎక్కువ అయినవి. ఇక్కడి నుండి 3 వైపుల దూరము లోనున్న మిషన్ కాంపౌండుకు కూడా ఈ పోస్టాఫీసు ద్వారానే ఉత్తరాలు బట్వాడా చేసారు. ఇద్దరు పోస్ట్ మెన్లు ఉండుట వలన బట్వాడా ఆలస్యముగా జరుగుచున్నది. కావున అదనముగా పోస్ట్ మెన్లను నియమించాలని ప్రార్థన.

ఎస్. హుసేన్

దేవరకొండ

* * *

సాయం కళాశాలలో ఎం. ఏ తరగతులు

అయ్యా.

ప్రయివేటుగా ఎం.ఏ. పరీక్షకుపోయు కావడానికి ఆంధ్రయూనివర్సిటీ వెంకటేశ్వర యూనివర్సిటీలలో అవకాశముంది గనుక ఆ ప్రదేశాలకు రాకపోకలు చేయ పొదలచాలాదిలోని ఉస్మానియా యూనివర్సిటీయందు అట్టి సదవకాశమును కలిగించియుండకపోవడము ఎంతేని విచారించవలసిన విషయము.

(శ్రీ) దామోదరం జీవయ్యగారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కాలములో రాజధానిలోని పాయంకాలాలలో ఎం. ఏ క్లాసుల నిర్వహణ ప్రయివేటుగా ఎం.ఏ పరీక్షకు కూర్చొనడానికి తగిన అవకాశమును విద్యుత్ కలిగి చదవలసినట్లు అయిన నందున, అట్టి అవకాశమున్నట్లయితే తాను గూడ ఎం. ఏ చేయగలవాడనేనని తమ ఉద్దేశ్యమును వ్యక్తపరిచియుండిరి. కాని వారు ఎంతో కాలం రాష్ట్ర ముఖ్యమంత్రిగా లేకపోవడానికో వారి ఆశయము ఉద్దేశ్యము- అలానే ఉండిపోయాయి. కాని ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వము యూనివర్సిటీ అధికారులు ఆలోచించి కాలదాని నగరంలోనున్న ఉస్మానియా యూనివర్సిటీయందుకూడా ఎం. ఏ పరీక్షకు ప్రయివేటుగా హాజరుకావడానికి పాయంకాలాలలో ఎం.ఏ తరగతులు ప్రారంభించడానికి ప్రయత్నించినట్లయితే నగటున్న కాలాలలో ఎం.ఏ చేయదలచిన ఎందరో యువతీ యువకులకు ఉద్యోగస్తులకు అవకాశము లభించును. కాబట్టి యూనివర్సిటీ అధికారులు ఆలోచించి సత్వరముగా అనగా ఈ సంవత్సరము విద్యా సంవత్సరమునుండిగాని లేదా కనీసం వచ్చేవిద్యా సంవత్సరము నుండైనా ఇటువంటి అవకాశమును కలిగించగలరని ఆశించుచున్నాము.

పి. సుదర్శనరెడ్డి

కాళ్వాన్ పాలు

* * *

తాటిచెట్ల పేలంపద్ధతి

అయ్యా!

దేశంలో పనియున్నంతవరకు తీర్పడినా ఆహారము పేదవారికి బతికి వారి పడుములు విరుగుట పరిపాటియైనది. పూర్వముముండి వేటవరకు యీ గౌడ కులమువారలు వారి స్వంతవృత్తిపైనే ఆధారపడి చూ జీవించుచున్నారు. ముఖ్యముగా తెలంగాణ ప్రాంతములో చాలమటుకు గౌడకులమువారు వారి స్వంతవృత్తిపైనే జీవనాధారపడియున్నారు వారలకు యితర వ్యాపారములోప్రవృత్తి లేదు. అందువలన యితరులపూర్వము తమ వృత్తిలోకే చిన్న చిన్న దుకాణములను ప్రారంభించి కంట్రాక్టు పద్ధతిని అతర్వాత పెద్దగ్రూప్ పద్ధతిని అవలంబించుటవల్ల వీమీలాభము లేకపోయినది. గ్రూప్ పద్ధతిలో పేరే కులమువారికి ఈ వృత్తిలో ప్రవేశం కల్పించడంవల్ల ఈ వృత్తిపై ఆధారపడి జీవించుచున్న నిరుపేదలకు యింతమ కష్టములు అధికమైనవి యిందులో పేరిలో ఎక్కువపాట ఎవరు పాడితే వారికే కంట్రాక్టులభిస్తున్నందున గ్రూప్ పద్ధతి ఏర్పడినప్పటినుండి డబ్బుగలవారలకే లాభము కలుగుతున్నది.

చిన్నగ్రూప్ పద్ధతి పెట్టి పెట్టుబడి దార్లపోటీని తగ్గించుటకు గీతవృత్తిలో ఉన్న గౌడుల మనుగడకు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

కాటం యాదయ్యగౌడ్

నిజామాబాద్

మారేడ్‌పల్లిలో సంస్కృత పాఠశాల

సికిందరాబాదు, జూన్ 20

సికిందరాబాదు ఈస్ట్ మారేడ్ పల్లిలోని ప్రభుత్వ సిబ్బంది సహకార గృహనిర్మాణ సంఘం ఆవరణలో శ్రీశంకర విద్యాలయం పేరిట పర్యాలను ప్రాచ్య ప్రాథమిక పాఠశాలకు శంకుస్థాపనోత్సవ పీఠానికి చెందిన జగద్గురు జయేంద్ర సరస్వతీ స్వాములవారు ఈ నెల 17వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభోత్సవం చేసారు.

ఈ పాఠశాలలోని తరగతులు ఇంతో చదివే విద్యార్థులకు ప్రాథమిక పాఠశాలకు నిర్దేశించిన పాఠ్య విషయాలకు తోడుచేడమే కాక సంస్కృత భాషను నిర్బంధంగా నేర్పుతారు.

సంస్కృత భాషను అభ్యసించడమను వయోజనులకోసం ఈ పాఠశాలలో సాయంతరగతులను నిర్వహించడానికి ఏర్పాట్లు జరిగినట్టు స్కూలు యాజమాన్యం ప్రకటించినది. ఇతర పాఠశాలలో చదివే విద్యార్థులకు, పెద్దలకు ఈ తరగతులలో సంస్కృత భాషను ప్రార్థన విషయాలను నీతిపాఠాలను తెలిపేరు. ఈమారేడ్ పల్లిలోని సంస్కృతి పాఠశాలలో సాయం కాల తరగతులు ఈనెల 28వ తేదీ సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతాయి. ఈ తరగతులలో చేరగోరువారు తమపేరు, వయసు అనన తేది, తల్లిదండ్రులు లేక పోషకుని పేరు రాయవలసి వుంటుంది. పాఠశాలలో జరిగే ఏతరగతులలో చేరదలచుకొన్నవారు వివరాలు తెలుపుతూ దరఖాస్తులు స్కూలు యాజమాన్యానికి పంపాలని ప్రకటన తెలిపింది.

సత్రం నిర్మాణానికై తిరుపతి దేవస్థానం 2 లక్షల విరాళం

తిరుపతి, జూన్ 20 (వి.టి.ఐ)

ఇక్కడ ప్రభుత్వ అన

లార్డ్స్ సభను రద్దు చేయాలని లేబర్ పార్టీ సభ్యుల ఉద్యమం

రొడీషియాపై ఆంక్షల ఉత్తర్వును త్రోసిపుచ్చిన ఫలితంగా చర్య

లండన్, జూన్ 20 (ఏపి)

లార్డ్స్ సభను రద్దుచేయాలని బ్రిటిష్ పార్లమెంటు లోని లేబర్ పార్టీ సభ్యులు ఉద్యమ ప్రారంభించారు. ఈవిషయంపై త్వరలో విల్సన్ నేడు ప్రకటన చేస్తున్నారు.

బ్రిటన్ నుండి విడిపోయిన వలస రాజ్యం రొడీషియా పై ఆంక్షలు విధిస్తూ జారీచేసిన ఉత్తర్వు లార్డ్స్ సభ త్రోసిపుచ్చినప్పటికీ అమలులో ఉందని కామన్స్ సభ నాయకుడు ఫ్రెడ్ పియర్సన్ అన్నారు.

ఉత్తర్వును సవరించి మళ్లీ పార్లమెంటు ఉభయ సభలకు సమర్పిస్తారని ఆయన చెప్పారు.

కొత్త ఉత్తర్వును త్వరలోనే కామన్స్ సభలో ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలియచేశారు. లార్డ్స్ సభ కూడా దీనికి ఉత్తర్వును పెద్దమెజారిటీతో త్రోసిపుచ్చలేదు. ఉత్తర్వుకు వ్యతిరేకంగా 198 వోట్లు వస్తే అనుకూలంగా 193 వోట్లువచ్చాయి. అంటే లార్డ్స్ సభలో కూడా రొడీషియాపై ఆంక్షలు వ్యతిరేకిస్తున్నది 5 మందే నన్న మాట. ఇంత తక్కువ మందిమాత్రమే వ్యతిరేకిస్తున్నారంటే అది లార్డ్స్ సభలో కూడా విల్సన్ కుగల ప్రభావం తెలుస్తున్నది.

రొడీషియాలో వాడేస్యాపై అక్రమ స్వాతంత్ర్య సమితి విధించిన పరిమిత ఆంక్షలు ఫలితంగా దిగుమతులు 87 శాతంకంటే ఎక్కువగా పడిపోయాయి. ఎగుమతులు 71 శాతం మేరకు తగ్గిపోయాయి. 1966 సంవత్సరం డిసెంబరు 16 న తీర్మానించడలి ఈ ఆంక్షలు విధించింది. బ్రిటన్ నుండి రొడీషియాకు దిగుమతులు 1966 లో 88,711,000 పౌండ్లు అయితే 1967 లో ఒకేసారి 406,000 పౌండ్లు తగ్గిపోయాయి.

సికింద్రాబాద్ సూపర్ బజారులో రోజుకు 30 వేల వ్యాపారం

(ఆంధ్రభూమి ప్రతినిధి, సికిందరాబాద్, జూన్ 20

గత నెల 27వ తేదీన ప్రారంభించిన సికింద్రాబాద్ బజారీ లో రోజుకు సగటున 20 వేల రూపాయల వ్యాపారం సాగుతున్నది వారోజున 30 వేల రూపాయల విక్రయాలు విక్రయించ గలిగినారు.

విద్యార్థులకు పాఠ్య గ్రంథాలయ విక్రయానికికూడా ఇక్కడ ఎర్పాట్లు చేస్తున్నారు.

నాగార్జున ఆయుర్వేద విద్యాపీఠం

హైదరాబాదు, జూన్ 20 (ఎ.ఎన్.ఎస్.)

నాగార్జున ఆయుర్వేద విద్యాపీఠం ఆయుర్వేద పాయం కళాశాల వర్షే నెల 1వతేదీ ప్రారంభమవుతుంది.

ఈ నెల 16వ తేదీను డి కాలేజీఅడ్మిషన్లు ప్రారంభమైనవి.

ఆయుర్వేద కళాశాలలో ఢిల్లీలోని అఖిలభారత ఆయుర్వేద విద్యాపీఠానికి సంబంధించిన అన్ని కోర్సులలోను ఆయుర్వేదభిషక్, విశారద, ఆచార్యపరీక్షలకు శిక్షణ ఇస్తారు. ఈ పరీక్షలకు ఇక్కడనే పరీక్షా కేంద్రం ఏర్పాటైనది. కళాశాలలో చేరగోరు విద్యార్థులు ఇక్కడి మురళీధర్ బాగ్ లోని ఆయుర్వేద విద్యాపీఠం అధికారులను పాయంత్రం 6 గంటలు రాత్రి 8 గంటలమధ్య కలుసుకోవాలని నాగార్జున ఆయుర్వేద విద్యాపీఠం ప్రకటించింది.

ఆలంపురము సమితిలో అభివృద్ధి కార్యక్రమం

ఆలంపురం, జూన్ 20

ఆలంపురము పంచాయతీ సమితి మొదటి సాయంత్రం సమావేశం ఎస్. జాంరెడ్డి అధ్యక్షతన జరిగెను. సమితిలోని వివిధ గ్రామములతో 4వేల రూపాయల వ్యయముతో 160 వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రములను ఈ ఆర్థిక సంవత్సరములో నెలకొల్పు పని ఈ సమావేశంలో నిర్ణయించారు.

సమితిలోని అభ్యుదయ రైతులకు 6 వేల రూపాయలు విలువగల మేలు రకపు విత్తనములను ఏకాలంలో సరఫరా చేయాలని నిర్ణయించారు సస్యరక్షణ కొరకు రైతులకు ఆవరణ మెన సమయమునకు 9600 రూపాయలు విలువగల పారథిన్, ఫారిడాల్ మొదలగు క్రిమిసంహారక ఔషధాలు సరఫరా చేయాలని నిర్ణయించారు.

పశు సంరక్షణ కార్యక్రమాల విషయమై పరిశీలన జరిపిన పిదప, ఈఆర్థిక సంవత్సరములో రెండు మేలుజాతి కోడెలను అరు పొట్టేళ్ళను, వంద మేలుజాతి కోళ్లు, గ్రుడ్లను మరియు పేపిల్లలను అభ్యుదయ రైతులకు సరఫరా చేయాలనికూడా నిర్ణయించారు. సమావేశపు తీపరలో శ్రీ రాంరెడ్డి సర్పంచ్ జాడారులను నుద్దేశించి ప్రసంగిస్తూ రైతులు సరియైన సమయములో తగు సలహాలు ఇచ్చి సరియైన విత్తనములను సకాలంలో చేయుటకు కృషి చేయవలయునని విజ్ఞప్తి చేసారు.

జనసంఘం కొడంగల్ ఎన్నికలు

కొడంగల్, జూన్ 20

కొడంగల్ లో పట్టణ జనసంఘ సర్వసభ్య సాధారణ సమావేశము ఈ నెల 16వ తేదీన తేలా జనసంఘ కార్యదర్శి శ్రీ హనుమన్ మొహమ్మద్ సహాయాన అధ్యక్షతన జనసంఘ కార్యాలయంలో జరిగెను. ఇందులో తాలూకా జనసంఘ కార్యదర్శి రాంచందర్ దొడ్డిగారు గూడా పాల్గొనిరి. 1968 1969 సంవత్సరమునకుగాను కొడంగల్ (తాలూకా) పట్టణ జనసంఘ నూతన కార్యవర్గము ఈ దిగువ విధంగా ఎన్నుకొనబడెను.

అధ్యక్షులుగురువాధరెడి అధ్యక్షులు కె. విశ్వనాథం ఆర్. గౌరీశ్వరాచారి ఉపాధ్యక్షులు ఎల్. నిరంజన్ రావు కార్యదర్శి చంద్రశేఖర్ మదన్ లాల్ సోధాగా సహాయ కార్యదర్శులు వి. లక్ష్మయ్య కోశాధికారి.

శ్రీయుతులు కె. సత్యనారాయణ, నర్సిరాములు ఎదరావు, శ్రీనివాస్ రయ్య, జి. వీరేశం, అనంతయ్య, శ్రీనివాస్, శ్యామ్ బాబు, మాస్టర్ సంచర్ల లక్ష్మయ్య, ఎస్. హన్మయ్య, లోమిటి శ్రీనివాస్, జగన్నాథ్ టైలర్, వి. ఈశ్వరయ్య గారు పి. సదాశివ, నిరంజన్ హన్మయ్య, వి. బిద్దప్ప, ఎం. శ్రీనివాస్, గుడిగ యెల్లప్ప, వి. శివాజీ కార్యవర్గ సభ్యులు.

టీచర్లు కాగోరిన అభ్యర్థుల లోకజ్ఞానం

సూరత్, జూన్ 20 (యు.ఎన్.ఐ)

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గుజరాత్ ముఖ్యమంత్రి పసుభాయి పోర్ బందర్ లో పుట్టాడు. క్రైస్తవ మత స్థాపకుడు ఆశోకుడు. ఇస్లామ్ మత స్థాపకుడు ఇబ్రాహీం లోధి.

దాదానగర్ హవేలీ కేంద్ర పాలిత ప్రాంతంలో టీచర్ల ఉద్యోగాలకోసం వచ్చిన అభ్యర్థులు ఇంటర్వ్యూలో చెప్పిన జవాబులు ఇవి. వారికి తమ రాష్ట్రాల భౌగోళిక ఎల్లల పరిజ్ఞానం కూడా లేదు. సహారా ఎడారి ఎక్కడుందంటే గుజరాత్ సరిహద్దు వద్ద ఉందని ఒక అభ్యర్థి చెప్పాడు. మరొకాయన బంగాళాఖాతం బుల్సార్ జిల్లాకు పశ్చిమ దిశకు ఉందన్నాడు. ఇంకొకాయన మధ్యధరా సముద్రం మారత్ ప్రక్కనుందన్నాడు.

అంతే కాదు. బొంబాయి నుండి వచ్చిన ఒకాయన అభ్యర్థికి ఆ రాష్ట్రంలో ఇటీవల భూకంపం సంభవించిన ఊరు తెలియదు.

శివాజీ శిల్పచాతుర్యం వల్ల వ్యాపిగాంచాడని ఒకరు చెప్పే, గౌతమ బుద్ధుడు మథురలోపుట్టాడని మరొకరు చెప్పారు మహమూద్ గజనీ సోమనాథ మందిరాన్ని దోపిడీ చేసినప్పుడు గుజరాత్‌ను ఏలుతున్నవాడు బహదూర్ షా అని ఒక అభ్యర్థి చెప్పాడు.

ఒక అభ్యర్థి గుజరాత్ ఉత్తర ప్రాంతంలో అసలు రాడ్ అనేదేలేదన్నాడు.

జాతీయవాది కొత్త డైరెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. సేన్

జీవనపరిస్థితులలో మెరుగుదల కోరుతూ అమెరికా రాజధానికి 40 వేల మంది పేదల యాత్ర

వాషింగ్టన్, జూన్ 20 (ఎ.పి)

ఒరు వారాలక్రితం స్వర్గీయమార్టిన్ లూథర్ కింగ్ నాయకత్వాన ప్రారంభమైన పేదలయాత్ర నేడు ఇక్కడ అబ్రహాం లింకన్ స్మారక స్తూపాన్ని సమీపించేముందు నీగ్రోలు, శ్వేతజాతి యులు, నిరుపేదలు పంజాబులు నిరువారు అనే భేదం లేకుండా వేలాదిమంది అమెరికను ఈయాత్రలో కలిసి ప్రదర్శనలు జరిపారు.

అమెరికా అధ్యక్షపదవికి పోటీ చేస్తున్న అభ్యర్థులు హ్యూబర్ట్ హంఫ్రీ, యూజీన్ మెకార్తీలు కూడా ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. దాదాపు 40 వేల మంది ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. వీరిని ఆదుపులో పెట్టడానికై 4 వేల 3 వందల మంది పోలీసులు పనిచేయవలసివచ్చింది.

ప్రదర్శన ముగిసిన అనంతరం జరిగిన సభలో నీగ్రో నాయకుడు విట్నీ యంగ్ ప్రసంగిస్తూ, తెల్లవారు, నల్లవారు కలిసి అహింసాయుత గానైనే ప్రదర్శనల చరిత్రలో బహుశా ఈ ప్రదర్శనే చివరదిగా నిలవిపోయేటట్టు జరపాలి సమయమిదే నిస్సాధ్యమే అహింసా స్థానాన్ని హింస ఆక్రమించుకుంటోంది పాలకులకు జ్ఞానోదయమయితేనే మంచిది అని హెచ్చరించారు.

గ్రీస్‌లో మంత్రివర్గం రద్దుచేసూ ప్రధాని పాపాడోపౌలో ప్రకటన

ఏథెన్స్, జూన్ 20 (ఏ పి)

గ్రీస్ ప్రధాని జార్జ్ పాపాడోపౌలోస్ నేడు తన మంత్రివర్గాన్ని రద్దుచేసి కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రకటించారు.

సైనిక నియంతృత్వానికూడా తల ప్రస్తుత ప్రభుత్వం ప్రజల ఆశలను నెరవేర్చనిలగాలు లేకపోతే తరువాతవారితో మంత్రివర్గం ఏర్పాటుచేయడం అవసరమని ఆయన అన్నారు.

1967 ఏప్రిల్ 21 పాపాడోపౌలోస్ సైన్యసహకారంతో ప్రధానమంత్రిగా రాజీనామా చేసి తిరిగి చక్రవర్తి ప్రభుత్వంలో మార్పులు సంతరించడ జరిగే మొదటిసారి.

అక్షరాస్యతా నిరోధానికి ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని విమర్శ

ఉపాధ్యాయుల రిట్రెంచ్‌మెంట్ పట్ల నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం

(ఆంధ్రభూమి విలేకరి)

సిద్దిపేట, జూన్ 20

రాష్ట్రోపాధ్యాయ సంఘము సిద్దిపేట, సమితి పక్షమున ఈ నెల 17వ తేదీన "ఉపాధ్యాయుల తొలగింపు వ్యతిరేక దినం" సందర్భముగా జరిగిన సమావేశమున వక్తలు మన రాష్ట్ర ప్రభుత్వాన్ని "అక్షరాస్యతను నిర్మూలించు ప్రభుత్వము" అని అభివర్ణించారు.

1967 మే 1వ తేదీ తర్వాత నియమింపబడిన ఉపాధ్యాయులను ప్రభుత్వము ఉద్యోగము నుండి తొలగించినందున నిరసన తెలియచేయడానికై శ్రీ వి. సత్యనారాయణస్వామి అధ్యక్షతన ఈ సమావేశము జరుపబడినది. సమావేశమునందు మెదక్ జిల్లా ఉపాధ్యాయ సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కె. రాజయ్య మాట్లాడుతూ రిట్రెంచ్‌మెంట్‌కు వ్యతిరేకమైన వెల్లువను చూపిన ప్రభుత్వము రిట్రెంచ్ ఉండబోదని ప్రకటించి, పెలవులలో తొలగించడం శోచనీయమనిరి. మరియు నిరక్షరాస్యతనునిర్మూలించదలచిన ఉపాధ్యాయుల తొలగింపు ద్వారా అక్షరాస్యతను నిర్మూలించయత్నిస్తున్నదని అన్నారు. జిల్లా ఉపాధ్యాయ సంఘ సహాయ కార్యదర్శి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము రోజుకు ఒకరకమైన ఉత్తర్వు జారీచేస్తూ ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టుచున్నదనిరి. కావున ఉపాధ్యాయులందరు ఐక్యతతో ప్రభుత్వ చర్యను ఎదుర్కొనవలెనని అనిరి.

శ్రీ యం. శ్రీరాములు మాట్లాడుతూ వినాడో నిర్ణయించిన పాఠశాలల్ని ప్రభుత్వము అమలు జరుపుచున్నదని తీర్మ వత్రమునకతుకులు వేసినట్లుగా ప్రతిపాదనలు గైదు రూపాయలను పెంచుతూ ఉపాధ్యాయులను సైతికముగా, సామాజికముగా, ఆర్థికముగా దుర్బలులను చేస్తున్నదని అంటూ విమర్శించిరి. పురప్రముఖులగు శ్రీ హరిపురము వెంకటరామయ్య మాట్లాడుతూ ప్రజాప్రభుత్వమును నడుపు ప్రజాప్రతినిధులు తమ కర్తవ్యమును విస్మరించి ఉద్యోగులను పీడించు శాసనములను జేయుచున్నారనియు వారికక్కు తెరుపించుటకు ఐక్యతతో పోరాటం సాగించవలెనని ఉపాధ్యాయులను ఉద్బోధించారు. శ్రీ పి.వి. బ్రహ్మయ్య మాట్లాడుతూ "నిష్పత్తి ప్రకారము ఉపాధ్యాయులు అనే సూత్రము ద్వారా ప్రభుత్వము అక్షరాస్యతను నిర్మూలించుచున్నదనియు ప్రజాస్వామ్యము బలపడుటకు పాఠశాలలు జీవగర్రలనియు అట్టి పాఠశాలలలో పనిజేయు ఉపాధ్యాయులను తొలగించుట ద్రోహమనియు నుడివిరి. మరియు శ్రీ వెంకటేశ్వర రెడ్డి జిల్లా ఉపాధ్యాయ సంఘ కార్యవర్గ సభ్యులను సభికులకు పరిచయము చేసిరి. తర్వాత శ్రీ పి. రామరెడ్డి వందన సమర్పణతో సమావేశము ముగిసినది.

మెట్‌పల్లి

ఉపాధ్యాయ సంఘ మెటుపల్లి సమితిశాఖ సభ్యులైన ఉపాధ్యాయులందరు ఈ నెల 17వ తేదీన మెటుపల్లి ఉన్నతపాఠశాల ఆవరణలో శ్రీ కె. కిషన్‌రావు అధ్యక్షతన సమావేశమైనారు 1967. మే 1వ తేదీ తరువాత నియమింపబడిన ఉపాధ్యాయులను రిట్రెంచ్ చేస్తూ ప్రభుత్వము జారీచేసిన ఉత్తర్వు పట్ల నిరసన తెలుపుతూ ఒక తీర్మానం ఆమోదించారు.

గిరిజన ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి

ఖమ్మంజిల్లా గిరిజన మహాసభ తీర్మానం

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం, జూన్ 20

అశ్వారావుపేట పంచాయతీ సమితి లోని మల్కాపురం గ్రామంలో ఇటీవల జరిగిన ఖమ్మం జిల్లా గిరిజనుల మహాసభను రాష్ట్ర నీటి వనరులశాఖ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి ప్రారంభించారు.

సభకు లోయ యువకుడు శ్రీ వి. వెంకటేశ్ అధ్యక్షత వహించాడు. శ్రీ ఎ. గోపాలరావు అతిథులకు సభికులకు స్వాగతం చెప్పారు.

గిరిజనులకు వ్యవసాయ భూములను మంజూరు చేసూ వ్యవసాయ అవసరాల నిమిత్తం రుణాలు ఇప్పించవలసినదనీ, గిరిజనులు నివసిస్తున్న ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించవలసిందనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ సభికులు ఒక తీర్మానాన్ని ఆమోదించారు. గిరిజన ప్రాంతాలలో అక్రమ పద్ధతిలో పాఠశాలలు ఏర్పాటు చేయవలసిందనివారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. మహాసభ ఆమోదించిన తీర్మానాలలో పేర్కొన్న అంశాలను ప్రభుత్వం పాను భూతితో పరిశీలిస్తుందని మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి హామీ ఇచ్చారు. సభలో ఖమ్మంజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యల్. నరసయ్య శాసనమండలి సభ్యుడు శ్రీ హీరాలాల్ మోరియా, శాసన సభ్యులు శ్రీయుతులు కె. శాంతయ్య, జి. సత్యనారాయణ డి. వెంకటయ్య బుచ్చి రామిరెడ్డి ఇస్మాయిల్ ప్రభృతులు ప్రసంగించారు. గిరిజన సమేమశాఖ డైరెక్టర్ శ్రీ కమలామనోహరరావు గిరిజనుల పరిస్థితులు మెరుగుపరచడానికి నిర్దేశించిన పథకాలను వివరించారు.

'నల్లగొండజిల్లాలో వ్యవసాయ కూలీలపై భూస్వాముల దౌర్జన్యం'

మార్క్సిస్టు శాసనసభ్యులఆరోపణ

హైదరాబాదు, జూన్ 20 ఎ.ఎన్.ఎస్.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి చెందిన నలుగురు శాసనసభ్యులు శ్రీయుతులు నందూరి ప్రసాదరావు, నరసింహారెడ్డి, యు. మల్లారెడ్డి, యన్. రామచంద్రారెడ్డి నల్లగొండజిల్లాలో వ్యవసాయ కార్మికోద్యమం కొనసాగిన రంగాపురం ముకుందాపురం, తుమ్మలపాడు గ్రామాలను సందర్శించారు.

ముకుందాపురంలో పోలీసులుజరిపిన కాల్పులలో ఒకడు తీవ్రంగా గాయపడ్డాడు.

వ్యవసాయ కార్మికోద్యమం ఫలితంగా గతంలో తిన పరిస్థితులు జరిగిన సంఘటనల గురించి తమ ఎదుట సాక్ష్యం చెప్పడానికి ఎవరు ముందుకురాకుండా ఉండడానికి భూస్వాములు ప్రయత్నించినప్పటికీ తాము ఏదో విధంగా సమాచారాన్నిరాబట్టినట్లు పేర్కొంటూ నలుగురు శాసన సభ్యులు సంయుక్తంగా ఒక ప్రకటన చేసారు.

తమ అనుచరులు దౌర్జన్య కార్యకలాపాలు కొనసాగించడానికి భూస్వాములు పిలిచిన, కొక్కిరాలి గ్రామాలను కేంద్రస్థానాలుగాఏర్పాటుచేసారని వారు తెలిపారు.

భూస్వాముల మనుష్యులవద్ద తుపాకులు ఈటెలు బల్లెములు మొదలైనవి ఉన్నాయనీ, వారు పోలీసు బందోబస్తు ఉన్న పెద్ద గ్రామాలలో ఆయుధాలతో కనబడారనీ, వారికి గ్రామాలలోని భూస్వాములు మద్దతు ఇస్తున్నట్లు శ్రీ నందూరి ప్రసాదరావు ప్రభృతులు ప్రకటనలో తెలిపారు. శాసనసభ్యులు గ్రామాలలో పర్యటించిన తర్వాత నల్లగొండ జిలా కలెక్టర్ మరుసటిరోజుగా ఈ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు గైకొంటానని ఆయన వారికి హామీ ఇచ్చారు.

టీచర్ల తొలగింపుపట్ల నిరసనగా జడ్‌చర్లలో సభ

జడ్‌చర్ల, జూన్ 20

మహబూబునగర్ జిల్లా జడ్‌చర్ల లో రాష్ట్ర ఉపాధ్యాయసంఘం స్థానికశాఖ ఆధ్వర్యాన ఈ నెల 17వ తేదీ సోమవారంనాడు "టీచర్ల రిట్రెంచ్‌మెంట్" పట్ల నిరసన దినం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ గోకుల్ అంజనేయులు అధ్యక్షత వహించారు.

మాజీ శాసనసభ్యుడు శ్రీ కొత్త కేశవులు ఉపన్యసిస్తూ విద్య, తిండి, వసతి, ఆరోగ్యం కల్పించని రాజ్యం ప్రజలే యోధ రాజ్యం కావేరదని, 2 వేల 5వందల మంది ఉపాధ్యాయుల నిరాశ్రయులగావించే ఉత్తర్వును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలనివిజ్ఞప్తిచేశారు. శ్రీ వి. భీమయ్య స్థానిక యన్. జి. వోలు పదవాన ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల ఉద్యమానికి తమ సానుభూతి ఉంటుందని చెప్పారు. శ్రీ ఉమామహేశ్వరరావు శ్రీ అబ్దుల్ అజీజ్ పాత్రి మధుసూదనాచార్యులు మొదలగు వారు ఉపన్యసించిరి. శ్రీ కాన్కిరమూర్తి ఉపాధ్యాయుల రిట్రెంచ్‌మెంటును ఖండిస్తూ తీర్మానం ప్రవేశపెట్టడమేకాక ఆ ఉత్తర్వును ప్రభుత్వం ఉపసంహరించుకునేదాక, దృఢదీక్షతో పోరాటం జరపాలని సభ్యులను కోరారు.

విద్యాప్రమాణాలు, విద్యార్థులలో సైతిక, మేధాశక్తులను పెంపొందించుటకు, మరియు ఉపాధ్యాయులకుండేమనిమిత్తమై ప్రభుత్వం ఎంటనే కొఠారి కమిషన్‌ను అమలుపరుచాలని, "గురువు"లపై ఇటి అస్త్ర ప్రయోగం చేయుట భారతదేశ సంస్కృతికి, సభ్యతకి హానికలిగి చడమైనదని శ్రీ అంజనేయులు అన్నారు.

టొటాఎరువుల ఫ్యాక్టరీ ఏర్పాటు పథకంపై ఉపసంఘం చర్చ

నిర్ణయాధ్యత కేంద్రమంత్రి వర్గానికి అప్పగింత

న్యూఢిల్లీ, జూన్ 20 (పి.టి.ఐ)

175 కోట్ల రూపాయల వ్యయంతో ఎరువుల ఫ్యాక్టరీనిర్మించడానికి టాటా సంస్థకు సమర్పించిన పథకంపై నిర్ణయం గైకొనే బాధ్యతను కేంద్రమంత్రి వర్గానికి అప్పగించారు.

ఆ ప్రతిపాదనపై ప్లానింగ్ కమిషన్ నివేదికనూ, ఆ పథకాన్నికూడా మంత్రి వర్గ ఉపసంఘం నేడు పరిశీలించింది. అయితే భేదాభిప్రాయాలు వచ్చినందున నిర్ణయాధ్యతను మంత్రివర్గానికి అప్పగించారు.

శ్రీనగర్ నుండి ప్రధాని తిరిగివచ్చిన మీదట జూలై 2వ తేదీన కేంద్ర మంత్రి వర్గం సమావేశం కావలసిఉన్నది.

శ్రీయుతులు మొరారిదేశాయ్ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్, అశోక్ మెహతా కె. శుక్లాల్ హాథీ, దినేశ్ సింగ్ ప్రభృతులు మంత్రివర్గ ఉపసంఘ సమావేశానికి హాజరైనారు.

నేర నిర్మూలన బిల్లుకు జాన్సన్ ఆమోదం

వాషింగ్టన్, జూన్ 20 (ఏ.పి)

ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న నేర నిర్మూలన బిల్లు మీద సంతకం చేసారు. ఆయన కాంగ్రెసును కోరినదానికి బిల్లు కొంచెం భిన్నంగా ఉన్నది.

గుడ్లలో మెల్ల అని సంతకం చేశానని జాన్సన్ అన్నారు. కేవలం పిస్తోళ్ళ అమ్మకం మీద మాత్రమే ఈ బిల్లు ఆంక్షలు విధిస్తున్నది. ఏ ఆయుధాలైనా స్వేచ్ఛగా మార్కెట్లో అమ్మడాన్ని నిషేధించాలని జాన్సన్ కోరారు.

సెనేటు, పార్లమెంటు న్యాయవ్యవహారాల సంఘం రేపు ఇక్కడ సమావేశమైనప్పుడు జాన్సన్ ప్రతిపాదనపై పరిశీలన జరుగుతుంది.

నిందితుడు ఇఛ్ఛాపూర్వకంగా వేలాన్ని ఒప్పుకున్నట్లు ట్రయిల్ జడ్జి నిర్ణయించినట్లయితే నేరం ఒప్పుదలను సాధ్యంగా స్వీకరించవచ్చుననికూడా ఈ బిల్లులో సూచించారు. కోర్టు అనుమతితో పైకోర్టు సమాధానాన్ని వినడానికి పోలీసులకు విశేషాధికారాలను కూడా ఈ బిల్లు సంక్రమిపజేస్తుంది. పోలీసులకు ప్రత్యేక శిక్షణ నివ్వడానికి 10 కోట్ల డాలర్లు కేటాయించాలని కూడా బిల్లు సూచిస్తున్నది.

రాబర్ట్ కెన్నెడి హత్య అనంతరం అమెరికా పార్లమెంటు ఈ బిల్లును రూపొందించినది.





మీ ఇంటినే బ్యాంక్ చేస్తారెందుకు?
మీ డబ్బు దాచుకుందుకు,
యూకో బ్యాంక్
చాలా సురక్షితమైంది
అత్యంత లాభదాయకం

మీ డబ్బును యూకోబ్యాంక్ డిపాజిట్ అకౌంట్‌లో దాచుకుంటే మీకు వడ్డీ లభిస్తుంది. వ్యవసాయం, పరిశ్రమలు,ఎగుమతులు, ప్రోత్సహించుటకు తోడ్పడుతుంది. ఆర్థికాభివృద్ధి, ఉపాదికల్పనవంటి భారత దేశపు సమస్యల పరిష్కారానికి చేయూతనిస్తుంది.

యూకోబ్యాంక్ మీకు తోడ్పడి, దేశాభివృద్ధి కార్యకలాపాల్లో పాల్గొనేలా చేయండి

యూకో బ్యాంక్ మీకూ మీ దేశానికికూడా తోడ్పడేలా చేయండి

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్
హెడ్డాఫీస్ : కలకత్తా.

ASF/UCO-418



రామ్‌సింగ్ ఒక మాట విను. నీ సియట్ టైర్లు పచ్చాయి శుఖలాల్ షాపులో ఉన్నాయి. వెళ్లి తీసుకురా

ఇంకో మాట. ఎత్తేక్కేటప్పుడు వైశాఖ్‌సింగ్ గాడికి చిక్కయింది అతనికి సాయపడివెళ్లు

అందమైన రాజీ ఆదరణాలు పెట్టుకుంటే ఆమె అందం పేరే చెప్పాలా? మీ గాడి మీద రోడ్డు మీద ఒక రాజీ. దానికి ఆదరణాలు సియట్ టైర్లు. రోడ్డు బాగున్నా, చెడిపున్నా; ప్రమాదమైన మలుపువున్నా, ఎత్తుగావున్నా; రాత్రిఅయినా, పగలయినా; ఎండా కాలమైనా, శీతాకాలమైనా సియట్ టైర్లతో ఎన్నోమైళ్ల ప్రయాణం సులభంగా పూర్తి చెయ్యవచ్చు. ఇదే పాటలేని సియట్ టైర్ల మహిమ. ఎలాటి రోడ్డు నైనా తట్టుకునేలట్టు తయారు చెయ్యడం వల్ల సియట్ టైర్లు చాలా ఏళ్లు బాగా పనిచేస్తాయ్యి. ఎన్నిమైళ్లు ప్రయాణం చేసినా వేడి ఎక్కువు. వాటికి రీట్రెడింగ్ చేయించటం కూడా చాలా సులభం. రీట్రెడింగ్ తర్వాత అవి కొత్త టైర్లకు మల్లే చాలా ఏళ్లు పనిచేస్తాయ్యి. మేలయిన ఆనేక సియట్ టైర్లు వున్నయ్యి: యూనివర్సల్ ట్రాక్షన్, స్టీల్ మాస్టర్, ఎస్‌టి 64, హై-ట్రాక్-లాగ్.

సియట్

ఏ కాలానికైనా పనికొచ్చే సియట్ టైర్లు మన్నికలో అపమానం-మీ గాడికి ఆదరణాలు

సియట్

యూనివర్సల్ ట్రాక్షన్ స్టీల్ మాస్టర్ ఎస్‌టి 64 హై-ట్రాక్-లాగ్

ఆక్రమిత భూభాగాల నుండి అరబ్‌ల గెంటివేత

ఇజ్రాయిల్ పై సిరియా ఆరోపణ

జ్యూరిచ్, జూన్ 20 (వ. వి)

ఆక్రమిత భూభాగాల నుండి అరబ్‌లను వెళ్లగొడుతూ ఇజ్రాయిల్ ఇ.కా కొనసాగిస్తూనే ఉన్నదని సిరియా వేదు ఆరోపించింది. ఏమర్జెన్సీ కాము వెళ్లిపోతున్నట్టుగా అరబ్‌లను బెదరించి ఇజ్రాయిల్ అధికారులు లేఖలు వ్రాయించుకొంటున్నారని సిరియా ప్రతినిధి సమితి కార్యదర్శికి వ్రాసిన లేఖలో వివరించారు.

వైద్య హాస్టల్

కావలెను

240మంది విద్యార్థులకు భోజనం తీర్చుటకు, కంట్రాక్టు పద్ధతిన కాకాపోరలోజనపు క్యాంటీన్ నడుపుటకు గాను అనుభవజ్ఞులైన హిందువుల నుండి దరఖాస్తులు కోరుచున్నారు.

కె. సి. గుప్త
కార్యదర్శి
కాచిగూడ స్టేషన్‌రోడ్
హైదరాబాద్.

(అర్-5486)

ఏజంట్లు కావలెను

చవుక్ ధరలకు, మన్నికకు, రంగుల హామీతో, అధునాతనమైన పేడ్కులు ప్రసిద్ధిగాంచినసుధేష్ టెరిక్లీన్ ఫాబ్రిక్స్, పట్టు రంగులకు రంగుమన్న పద్ధతిపై ఏజంట్లు కావలయును. సమీపాలకు అడగండి:

SUDESH TEXTILE MILLS
LUDHIANA

PASS BY PRIVATE STUDY!
Excellent Postal Tuition And Oral Classes For
M.A., B.A., INTER MATRIC
(Hindi not necessary)
For Prospectus, apply with 50 paise stamps:
PREMIER TUTORIAL COLLEGE
Trivandrum-1.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పాంతిక విద్యాశాల

ప్రకటన

12-6-1968 తేదీ పత్రికలో ప్రచురించిన ప్రకటనలోని పేరా II కి కిందివి సవరణ యివ్వనైనది "కర్ణాటక గాత్రం వీణ, వయోలిన్‌లో 5 సంవత్సరాలలోపు సర్టిఫికేట్ కోర్సులు" అని వున్నదానిని కర్ణాటక గాత్రం వీణ, వయోలిన్‌లో 5 సంవత్సరాల సర్టిఫికేట్ కోర్సులుగా సవరించుకోగలరు

సాంకేతిక విద్యాధికారి
హైదరాబాద్ (ఆంధ్ర)

ప్రకటన

బొలారం, కంటోన్మెంట్ జనరల్ ఆస్పత్రిలో గౌరవ పెడియాట్రిషియన్ పదవికి దరఖాస్తులు కోరబడుచున్నవి. గౌరవ పెడియాట్రిషియన్ వారానికి ఒక పర్యాయం విజిట్ చేయవలసి వుంటుంది. వేతన స్థాయి రు: 60/రూ. చెల్లించబడును యోగ్యతగల అభ్యర్థులు పూర్తి పూరించిన బయోడేటా ధృవపత్రాలు ఆతరువాత దరఖాస్తులు దిగువ తెల్పిన వారికి 29-6-68లోపు అందజేయవలెను.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
సికింద్రాబాద్ కంటోన్మెంట్
(ఇంచార్జి సివిల్)

దక్షిణ మధ్య రైల్వే

20-6-68 నుండి మద్రాసు-కాజీపేట ఎక్స్‌ప్రెస్, మద్రాసు సెంట్రల్‌లో సుర్యోదయం 18-00 గంటలకు బయలుదేరి కాజీపేటకు రాత్రి 2-30కు చేరుతుంది. రైలు నెం: 21ని 21-A అని మార్చి "A" గా మరు. కాజీపేట మద్రాసు ఎక్స్‌ప్రెస్, కాజీపేటలో రాత్రి 0 గంటకు బయలుదేరి మద్రాసు సెంట్రల్‌కు 10-45 గంటలకు చేరునట్టి రైలు నెం: 22ను, 22-A (ఇదివరకు రెండు "A" గా మార్చబడినది.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్
సికింద్రాబాద్.

అగర్తలా కుట్రకేసు విచారణ ప్రారంభం

తూర్పుపాకిస్తాన్ సైనికాధికారులు, జవాన్లపై ప్రభుత్వ నేరారోపణ

ఢాకా (తూర్పుపాకిస్తాన్) జూన్ 20 రాయిటర్

తూర్పుపాకిస్తాన్‌ను పాకిస్తాన్‌నుండి వేరు పరచడానికి భారత దేశసహాయంతో పాయుధతిరుగుబాటుకు కుట్రజరిపారన్న నేరంపై ప్రతిపక్షమైన అవామీలీగ్ నాయకుడు షేఖ్ ముజీబుర్ రహ్మాన్ పైన మరి 34 మంది అయన అనుచరులపైన నిన్నటిరోజు సైనిక కోర్టులో విచారణ ప్రారంభమైనది.

ఎనిమిదిమంది జడ్జీలు కమిషన్ అధికారులపైన సైనికులపైన కూడా ఇదే నేరంపై విచారణ జరుగుతున్నది. నిన్నటి విచారణలో సైనికులపైన వ్యక్తిత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు నేరారని నేరారోపణ చేశారు.

తాను నిర్దోషినని, తనకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతున్నదని అవామీలీగ్ నాయకుడు షేఖ్ ముజీబుర్రహ్మాన్ కోర్టులో చెప్పారు.

విచారణ రేపు కొనసాగుతుంది 200 పాతుల విచారణ జరుగవలసి ఉన్నది కనీసం వీరాదిహాజైహ రెండుసాగగలదని చెప్పారు

అరెస్టులు 1967 ప్రారంభంలో జరిగాయి మెరుపు దాడులు జరిపి సైన్య-మీద దౌర్జన్యాలని చివరకు తూర్పుపాకిస్తాన్‌ను విడదీసి భారత ప్రభుత్వ గుర్తింపుతో ప్రభుత్వమేర్పాటు చేయాలని కుట్రపన్నినట్టు అభియోగ పత్రంలో పేర్కొన్నారు.

ముజీబుర్ రహ్మాన్‌ను 1964 లో కలసి కుట్రదారులకు సర్వవిధాలా సహాయం చేయగలమని చెప్పడం జరిగిందని కూడా అభియోగ పత్రంలో పేర్కొన్నారు.

కుట్రదారుల సమావేశాలు జరిగాయని హోటల్లో షేఖ్ పాల్గొన్నాడని కూడా అభియోగాలలో ఉన్నది.

ఢాకా పెట్రోల్ స్టేషన్‌కు పెట్రోల్ ఇవ్వకోరం వెళ్ళినప్పుడు వెళ్ళి అక్కడ కుట్రదారులు భారత దౌత్యోద్యోగులను కలుసుకున్నారని, అయుధాలు మందుగుండు సామగ్రి సరఫరాకు ముందు తిరుగుబాటు వాయకులు భారత ప్రభుత్వ అధికారులను ఒకసారి కలుసుకోవాలని భారత కౌత్యాధికారి చెప్పారని జూలై 12 న ఇద్దరు భారత భూభాగ లోని అగర్తలాకు వెళ్ళారని అభియోగ పత్రంలో పేర్కొన్నారు.

సంతాన నిరోధక శస్త్ర చికిత్సకై మేలురకం పరికరాల సరఫరా

న్యూఢిల్లీ, జూన్ 20

